# సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

**కోరుట్ల, న్యూస్‌టుడే:** కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సేంద్రియ వ్యవసాయం ముద్దు, కృత్రిమ ఎరువుల వద్దు అనే అంశంపై గురువారం విద్యార్థులకు ప్రయోగ పూర్వకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, రసాయనశాస్త్ర అధ్యాపకురాలు నీలి వాసవి రసాయనిక ఎరువులు అధిక వినియోగంతో పండించిన పంటలను తీసుకోవడంతో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. సేంద్రియ ఎరువుల తయారీ, దాని ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులను తగ్గించి ప్రకృతి సిద్ధమైన ఎరువులను వినియోగించాలని పేర్కొన్నారు.



Scanned with OKEN Scanner